

విద్యార్థులతో నలంద విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కశ్యప్‌వర్మ

## వివిధ రంగాల్లో ప్రోత్సాహం

పంజాగుట్ట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): వెంగళరావునగర్‌లోని నలంద విద్యాసంస్థల విద్యార్థులను వారి అభిరుచులకు అనుగుణంగా వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మంతెన సూర్యనారాయణ కశ్యప్ వర్మ తెలిపారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయపు తొలిమెట్టు



కేక్ కట్ చేస్తున్న శ్రీ సాయిరాం స్కూల్ నిర్వాహకులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు విజయపు తొలిమెట్టు పదో తరగతి మాత్రమేనని శ్రీ సాయిరాం స్కూల్ గ్రూప్ అధినేత నల్లపాటి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పాఠశాలలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.నరసింహారావు, హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థుల ప్రతిభ

బోరబండలోని తెలంగాణ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. 67మందికి 66మంది ఉత్తీర్ణులయ్యారు. శ్రీచేతన్‌రెడ్డి (570), పోచమోని గణేశ్(523), ఎం.ప్రశాంత్‌రెడ్డి(505), జి.శేఖర్(504) మార్కులు సాధించారు.



శ్రీ చేతన్ రెడ్డి



పోచమోని గణేశ్

యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో 172 మందికి 153 మంది పాసయ్యారు. సుక్క నందిని (566), పైడి లావణ్య(555), లహరిక (528), రిషిత(516), జాకియా (512) మార్కులు సాధించారు.



పైడి లావణ్య



సుక్క నందినికి మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు

# పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల ప్రతిభ

పంజాగుట్ట/బేగంపేట/యూసుఫ్‌గూడ/అమీర్‌పేట/వెంగళరావునగర్/బోరబండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): పదోతరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఖైరతాబాద్, షేక్‌పేట మండలాల పరిధిలో మొత్తం 17 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉండగా, 1,289 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాశారు. 1,110 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఉప విద్యాశాఖాధికారి శామ్యూల్ రాజ్ తెలిపారు. చింతల్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9 మంది పరీక్షలు రాయగా ఆరుగురు, ఎర్రమంజిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంగ్లిష్ మీడియంలో 46 మందికి 41 మంది పాసయ్యారు. ఆర్.లోకేష్(542), బి.వినయ్(518), కె.స్వర్ణ(498) మార్కులు సాధించారు. జవహర్‌నగర్‌లోని అమీర్‌పేట నెంబర్.1 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు మీడియంలో 17 మందికి 14 మంది, ఇంగ్లిష్ మీడియంలో 57 మందికి 53 మంది పాసయ్యారు. శ్రీకృష్ణ(507) మార్కులు సాధించారు.

- బేగంపేట డివిజన్‌లోని బండిమెట్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన తేజశ్రీనివాస్‌కృష్ణ (547) మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 38 మందికి 32 మంది ఉత్తీర్ణత సాధించారని హెచ్‌ఎం శర్మ తెలిపారు. బేగంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పి.లహరి(515) మార్కులు సాధించారు. ఈ పాఠశాలలో 54 మందికి 49 మంది పాసయ్యారని హెచ్‌ఎం ఎస్.యాదగిరి తెలిపారు. రాజ్‌భవన్ పాఠశాలలో 114 మందికి 111 మంది ఉత్తీర్ణత ఉత్తీర్ణత సాధించారని, 21 మంది 500కు పైగా మార్కులు సాధించారని ఇన్‌చార్జి హెచ్‌ఎం గోపాల్ తెలిపారు.
- సనత్‌నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఇందు(540), హసిని(531), ఎస్సార్టీలోని రౌండ్‌టేబుల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన సాయికృతి(526), వి.సరస్వతి(515) మార్కులు సాధించారు.
- అమీర్‌పేట ఉన్నత పాఠశాలకు చెందిన 63కి 58 మంది ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరం 86 శాతం ఉత్తీర్ణత మాత్రమే సాధించగా ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతం 92కు పెరిగింది. పాఠశాలకు చెందిన ఆషిత (540), నగీన(539), శ్రీ వాత్సవ(529) మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచినట్లు డిప్యూటీ డీఈఓ యాదయ్య తెలిపారు.
- వెంగళరావునగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 43 మందికి 41 మంది పాసయ్యారు. సీహెచ్ రాఘవి(542), ఆర్.హాసిని(528), సీహెచ్ బిందుశ్రీ(510), వై.శరణ్య(505), వి.గౌరీదుర్గ(501) మార్కులు సాధించారు.
- బోరబండ బలహీనవర్గాల కాలనీలోని నాట్కో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 75 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పాఠశాల నుంచి 264 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, 199 మంది ఉత్తీర్ణులయ్యారు. సి.దేవహర్ష (540), కె.జీవన్ కుమార్(515), జి.ప్రిస్కిల్లా(510), నౌషీన్ బేగం(509), జీనత్ ఫాతిమా(504) మార్కులు సాధించారు.



పి.తేజశ్రీనివాస్ కృష్ణ(547) | ఆర్.లోకేష్ (542) | సీహెచ్ రాఘవి (542) | ఆషిత (540) | ఇందు (540) | సి.దేవహర్ష (540) | నగీన (539)



హసిని (531) | శ్రీ వాత్సవ (529) | ఆర్.హాసిని (528) | బి.వినయ్ (518) | పి.లహరి (515) | కె.జీవన్ కుమార్ (515) | సీహెచ్ బిందుశ్రీ (510)



వై.శరణ్య(505) | కె.శ్రీకృష్ణశ్రీనివాస్(504) | ఆర్.స్వర్ణ(498)



మార్కుల జాబితాను చూపిస్తున్న గతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



విజయ సంకేతం చూపిస్తున్న ఎన్‌బీటీనగర్ పాఠశాల విద్యార్థులు

## ఆకట్టుకుంటున్న ఎల్‌బీనగర్ సమ్మర్ మేళా



ప్రదర్శనలో ఆకట్టుకుంటున్న రకరకాల చేపలు

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సముద్రం లోపలికి వెళ్లి వందల రకాల చేపలతో కాలక్షేపం చేసినట్లుగా ఏర్పాటైన ఎల్‌బీనగర్ సమ్మర్ మేళా సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఎల్‌బీనగర్ కామినేని ఆస్పత్రి సమీపంలో ఏర్పాటైన సమ్మర్ మేళా-2025లో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు సరదాగా గడిపేలా చూడముచ్చటగా ప్రదర్శనను కొలువుదీర్చారు. చల్లటి వాతావరణంలో ప్రత్యేకంగా ఏర్పాటైన ఫిష్ టన్నెల్‌లో ఎప్పుడూ చూడలేని వందల రకాల చేపలు సందర్శకులను కనువిందు చేస్తున్నాయి. దీంతో పాటు రకరకాల ఎమ్యూజ్‌మెంట్లలో పిల్లలు, యువత సందడి చేస్తున్నారు. దీంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన అనేక రకాల వస్తువులు సరసమైన ధరలకు ఇక్కడ లభిస్తున్నాయి. ప్రదర్శన ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటుందని నిర్వాహకుడు సయ్యద్ మోయిన్ అలీ తెలిపారు.

## బేగంపేటలో డెంటల్ డాక్టర్ ఆత్మహత్య



కొమ్ము మహర్షి

బేగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): డెంటల్ డాక్టర్ ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధి బ్రాహ్మణవాడిలో బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా మల్లంపేటకు చెందిన కొమ్ము మహర్షి(30) డెంటల్ డాక్టర్. కొంతకాలంగా బై పోలార్ డిజార్డర్(ఒక విధమైన మానసిక) వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తరచూ చాను చనిపోవాలనుకుంటున్నట్లు చెప్పేవాడు. మంగళవారం బ్రాహ్మణవాడిలోని సోదరుడికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పడంతో మహర్షిని ఆయన ఇంటికి తీసుకెళ్లాడు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు పనిమీద సోదరుడు బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లోని బెడ్‌రూమ్‌లో మహర్షి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతసేపటి అనంతరం ఇంటికి వచ్చిన సోదరుడు గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు తెలిపారు.

## ఇంటి నుంచి వెళ్లిన ఇద్దరు.. కుటుంబసభ్యులకు అప్పగింత

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిపోయిన యువతితోపాటు గృహిణిని ఖైరతాబాద్ పోలీసులు 24 గంటల్లోనే గుర్తించి వారి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కళాశాలకు చెందిన యువతి మంగళవారం ఉదయం ఇంటి నుంచి కళాశాలకు వెళ్తున్నట్లు చెప్పి తిరిగి రాలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఆమె ఫోన్ నెంబర్ ఆధారంగా విచారించి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి పోలీసుల సహాయంతో అదుపులోకి తీసుకొని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.

### మరో కేసులో గృహిణి..

భర్తపై అలిగి ఇంటి నుంచి వెళ్లిన గృహిణిని పోలీసులు గుర్తించి ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు. ఖైరతాబాద్‌కు చెందిన భార్యాభర్తలు తరచూ గొడవపడుతుండేవారు. ఈనెల 29న గృహిణి(45) ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. తిరిగి రాకపోవడంతో భర్త ఫిర్యాదు మేరకు ఆమె ఆచూకీని పోలీసులు కనిపెట్టారు. కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబసభ్యులకు అప్పగించారు.

## క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

అమీర్‌పేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వ్యక్తిని ఎస్ఆర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అమీర్‌పేట ఏషియన్ సత్యం మాల్ సమీపంలో ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు. సినీ పరిశ్రమలో బౌన్సర్‌గా పనిచేస్తున్న ప్యాతగౌడ రవితేజ(33) ఆన్‌లైన్‌లో బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపి కన్ను పోగొట్టుకున్నాడు

బంజారాహిల్స్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనం నడిపి ఓ వ్యక్తి కన్ను పోగొట్టుకున్నాడు. అల్లాపూర్‌కు చెందిన బంటి దేవన్‌కుమార్ మాదాపూర్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. ఈనెల 29న తన స్నేహితుడు వెంకన్నతో కలిసి ద్విచక్రవాహనంపై మాదాపూర్ నుంచి జూబ్లీహిల్స్‌కు బయలు దేరాడు. పెద్దమ్మతల్లి ఆలయం మెట్రోస్టేషన్ వద్ద యూటర్న్ తీసుకుంటుండగా వాహనం అదుపు తప్పి కిందపడింది. ఇద్దరు కిందపడ్డారు. వాహనం నడుపుతున్న దేవన్‌కుమార్ కుడి కన్నుకు తీవ్రంగా దెబ్బతగిలింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి దేవన్‌కుమార్‌కు శ్వాస పరీక్ష చేయగా 200 ఎంజీ మద్యం తాగినట్టు నిర్ధారణ అయింది. దేవన్‌ను ఆస్పత్రికి తరలించిన జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రైవేట్ ఉద్యోగిపై ఆటోడ్రైవర్ దాడి

బంజారాహిల్స్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రూ.30 తక్కువగా ఇచ్చాడని ఆటో డ్రైవర్ ఓ ప్రైవేట్ ఉద్యోగిపై దాడి చేసి గాయపర్చాడు. మాదాపూర్‌కు చెందిన ప్రఫుల్ కులకర్ణి ఓ ప్రైవేట్ కళాశాలలో సీనియర్ అకౌంటెంట్. ఈనెల 29న పనినిమిత్తం ఆటో ఎక్కి జూబ్లీహిల్స్ రోడ్డు నెంబరు.14కు వచ్చాడు. ఆటో దిగి డ్రైవర్ ఫోన్ పేకు రూ.20 పంపించాడు. ఆటోడ్రైవర్ రూ.50 ఇవ్వాలని అడిగాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహంతో ఆటోడ్రైవర్ కులకర్ణి పై దాడి చేసి గాయపర్చాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## యువతి అదృశ్యం



సుప్రియ

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన యువతి కనిపించకుండా పోయింది. ఈ సంఘటన ఖైరతాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఖైరతాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన సుప్రియ(25) వ్యసనాలకు బానిసగా మారి తరచూ కుటుంబసభ్యులతోనూ, స్థానికులతోనూ గొడవకు దిగేది. ఏప్రిల్ 27న మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన సుప్రియ తిరిగి రాలేదు. తల్లి మీరాబాయి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత



బోరబండలో భవనాన్ని సీజ్ చేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది



ఎస్పీఆర్‌హిల్స్‌లో ఇంటిని కూల్చివేస్తున్న రెవెన్యూ, జీహెచ్‌ఎంపీ సిబ్బంది

బోరబండ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): అనుమతి లేకుండా చేపట్టిన పలు నిర్మాణాలను జీహెచ్‌ఎంసీ సర్కిల్-19 పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ఖైరతాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది బోరబండ పోలీసుల బందోబస్తు మధ్య బుధవారం కూల్చివేశారు. బోరబండ డివిజన్ వినాయకరావునగర్‌లో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు టి.కృష్ణమోహన్ నిర్మిస్తున్న భవనంతోపాటు ఎస్ఆర్‌టినగర్‌లో మరొక భవనాన్ని జీహెచ్ఎంసీ సిబ్బంది కూల్చారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్ టి.అంజయ్యనగర్‌లో రహదారిపై నిర్మించిన బాత్‌రూమ్‌ను కూల్చారు. కాగా, వినాయకనగర్‌లో ప్రధాన రహదారిపై నిర్మించిన ఇంటిని జీహెచ్‌ఎంసీ సిబ్బందితో పాటు ఖైరతాబాద్ మండల రెవెన్యూ సిబ్బంది నేలమట్టం చేశారు. ఈ ఇంటిపై అనేక ఫిర్యాదులు అందడంతో గతంలో జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఇంటితో పాటు ప్రహరీ గేటుకు తాళం వేశారు. కొన్నిరోజుల క్రితమే రెవెన్యూ సిబ్బంది ఇంటి ప్రహరీని కూల్చారు. బుధవారం రెండు విభాగాల సిబ్బంది కలిసి ఇంటి ప్రహరీతో పాటు ఇంటిని నేలమట్టం చేశారు. జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ఎస్.ప్రసీద, లక్ష్మీనారాయణ, స్పందన, మౌనిక, క్రాంతి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, ఖైరతాబాద్ మండల ఆర్ఐ ఆర్. రాజిరెడ్డి, షేక్ మెహతాబ్ పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా, కొద్దిసేపటి తర్వాత జీహెచ్‌ఎంసీ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ, సిబ్బంది మరోసారి బోరబండలోని కృష్ణమోహన్ ఇంటికి వచ్చారు. ఇంట్లో వారిని బయటికి పంపించి ఇంటిని సీజ్ చేశారు. తమబస్తీలో అనుమతి లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు అనేకం ఉన్నాయని, మిగతా భవనాలను కూడా కూల్చివేయాలని కృష్ణమోహన్ కోరారు. కక్ష సాధింపు చర్యలో భాగంగా తన ఇంటిని కూల్చారని ఆయన ఆరోపించారు. ఉన్నపళంగా ఇంటిని సీజ్ చేస్తే తల్లి,భార్య, చిన్నపిల్లలతో ఎక్కడ ఉండాలని అధికారులను ఆయన ప్రశ్నించారు.



వాటర్‌బోర్డు ట్రాన్స్‌మిషన్ చీఫ్ జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ, వాటర్‌బోర్డు క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఉన్న రవీందర్‌రెడ్డి పదవీ విరమణ పొందారు. ఖైరతాబాద్ వాటర్‌బోర్డు ప్రధానకార్యాలయంలో వాటర్‌బోర్డు ఇంజనీర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో సత్కరించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వాటర్‌బోర్డు ఎండీ అశోక్‌రెడ్డి, డైరెక్టర్లు, సీజీఎంలు, జీఎంలు పాల్గొన్నారు.
● హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి



ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానపత్రిక ఇస్తున్న కుమార్‌గౌడ్

## ఎమ్మెల్యే తలసానికి ఆహ్వానం

అమీర్‌పేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రేపటి నుంచి 4వ తేదీ వరకు నిర్వహించనున్న ఎస్ఆర్‌నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి 30వ వార్షిక బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు బుధవారం ఆయన నివాసంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారితో కలిసి ఆలయ చైర్మన్ బొడ్డు కుమార్‌గౌడ్ అందజేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా తలసాని సూచించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలచారి, బీఆర్ఎస్ పార్టీ అమీర్‌పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, అశోక్ యాదవ్, తాళ్ల శ్రీనివాస్‌గౌడ్, వనం శ్రీనివాస్, కూతురు నర్సింహ, కట్టా బలరాం తదితరులు పాల్గొన్నారు.

# బసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి

● అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి



బసవేశ్వర చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముకుందరెడ్డి తదితరులు

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): సంఘ సంస్కర్త మహాత్మా శ్రీబసవేశ్వర ఆశయాలకు అనుగుణంగా నేటితరం నడుచుకోవాలని అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి అన్నారు. బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బసవేశ్వరుడిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకుసాగాలని సూచించారు. అనంతరం సికింద్రాబాద్ కంటోన్మెంట్‌కు చెందిన ఇంటర్ విద్యార్థులు నందు, కేదారినాథ్, శివకుమార్‌ను శాలువా, మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతి, రాధిక పాల్గొన్నారు.



బసవేశ్వరుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న విజయారెడ్డి, రాచప్ప తదితరులు

### బసవేశ్వర సూచనలు ఆచరణీయం

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): కులమతాలకతీతంగా మనుషులంతా ఒకటేనని 12వ శతాబ్దంలోనే చాటిచెప్పిన మహనీయుడు మహాత్మ బసవేశ్వరుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం ఖైరతాబాద్ భారీ గణపతి వేదిక వద్ద రాష్ట్ర వీరశైవ లింగాయత్, లింగబలిజ సంఘం ఆధ్వర్యంలో బసవ జయంతిని నిర్వహించారు. ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయారెడ్డి, బీఆర్ఎస్ నేతలు మన్నె గోవర్ధన్ రెడ్డి, గజ్జెల నగేష్ ఆయన విగ్రహానికి పూలు సమర్పించి పూజలు చేశారు. కల్లపల్లి రాచప్ప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహేందర్‌బాబు, మహేష్‌యాదవ్, మధుకర్‌యాదవ్, ప్రవీణ్, సతీష్, గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ సింగరి రాజ్‌కుమార్, సభ్యులు సందీప్‌రాజ్, బాల్‌కుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

## మైనర్లు వాహనాలు నడపొద్దు

● ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

బేగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మైనర్లు వాహనం నడిపితే చట్టరీత్యా నేరమని ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బేగంపేటలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రాఫిక్ నిబంధనలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు పిల్లలు(మైనర్లు) వాహనాలు నడిపితే వాహనం రిజిస్ట్రేషన్ సంవత్సరం పాటు రద్దవుతుందన్నారు. కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ నాగుల అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.



లేఖా భవన్‌లో ప్రశాంతికి వీడ్కోలు పలుకుతున్న ఉద్యోగులు

## రైల్వేలో 112 మంది పదవీ విరమణ

**చిలకలగూడ, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి):** దక్షిణ మధ్యరైల్వే సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు బుధవారం పదవీ విరమణ చేశారు. రిటైరయిన ఉద్యోగులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు సందడిగా మారాయి. రైల్ నిలయంలో సీనియర్ సెక్షన్ ఆఫీసర్ రఘునాథ్, లాలాగూడ కేంద్రీయ రైల్వే ఆసుపత్రిలో డెర్మటాలజిస్ట్ రమేష్, హైదరాబాద్ డివిజన్‌లో చీఫ్ సూపరింటెండెంట్ వినోద్ కుమార్ (నంది అవార్డు గ్రహీత, గాయకుడు), లేఖా భవన్‌లో ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రశాంతికి తోటి ఉద్యోగులు శాలువ, జ్ఞాపికలు అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు.



టీటీఐ బేగంపేటలో మైనర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి

## మైనర్లు వాహనం నడపడం చట్టరీత్యా నేరం

**బేగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** మైనర్లు వాహనం నడిపితే చట్టరీత్యా నేరమని ట్రాఫిక్ అదనపు డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం బేగంపేటలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ట్రాఫిక్ నిబంధనలపై జరిగిన అవగాహన కార్యక్రమానికి వేణుగోపాల్‌రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 ఏళ్ల లోపు పిల్లలు (మైనర్లు) వాహనాలు నడపరాదని, అది చట్టరీత్యా నేరమన్నారు. వారు వాహనాలు నడిపితే వాహన రిజిస్ట్రేషన్ ఏడాది పాటు రద్దవుతుందన్నారు. ఇప్పటి వరకు బేగంపేటలోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో 875 మంది మైనర్లకు వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు. కౌన్సిలింగ్‌లో 120 మంది ట్రాఫిక్ ఉల్లంఘించిన వాహనదారులు, కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ అశోక్ పాల్గొన్నారు.



పునరావాస కేంద్రంలో చేర్పించిన యాచకులతో ఏసీపీ శంకర్‌రాజు

## పునరావాస కేంద్రాలకు యాచకులు

**రెజిమెంటల్ బజార్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** ప్రధాన కూడల్లో యాచిస్తూ దుర్భర జీవితం గడుపుతున్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు ట్రాఫిక్ సాఫీగా వెళ్లడానికి యాచకులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్‌రాజు తెలిపారు. బుధవారం నార్త్ జోన్ ట్రాఫిక్ పోలీసులు, లా అండ్ ఆర్డర్ పోలీసులు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది, రాంజీ దీపక్ ఎన్జీవో సంయుక్తంగా ప్రత్యేక డ్రైవ్ ద్వారా సంగీత్ జంక్షన్, వైఎంసీఏ జంక్షన్, సీటీవో జంక్షన్ ప్రాంతాలలో ఉన్న 26 మంది యాచకులను బేగంపేటలోని పునరావాస కేంద్రానికి తరలించారు.

## రాజీవ్ యువవికాసం పత్రాలు సమర్పించాలి

**రాంగోపాల్‌పేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారు మే 14 లోగా ఆయా వార్డు కార్యాలయాల్లో పత్రాలను సమర్పించాలని సికింద్రాబాద్ తహసీల్దార్ ఇస్లావత్ పాండునాయక్ తెలిపారు. పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఏప్రిల్ 14వ తేదీ వరకు స్వీకరించిన విషయం విదితమే. సికింద్రాబాద్ మండల పరిధిలో ఏడువేల పై చిలుకు దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ అన్నారు. ఆన్‌లైన్‌లో ఏయే పత్రాలను అప్‌లోడ్ చేశారో వాటి హార్డ్ కాపీలను వార్డు కార్యాలయంలో అధికారులకు సమర్పించాలని ఆయన మంగళవారం తెలిపారు.

## రైల్వే పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**చిలకలగూడ, ఏప్రిల్30 (ఆంధ్రజ్యోతి) :** రైల్వే పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆల్ ఇండియా రైల్వే రిటైర్డ్ రైల్వే మెన్ ఫెడరేషన్ ప్రతినిధులు ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ నిర్మలా రాజారాంకి బుధవారం వినతి పత్రం అందజేశారు. రేణిగుంట క్యారేజ్ వ్యాగన్ వర్క్ షాపు పెన్షనర్లకి సరైన వైద్యసేవలు అందటం లేదని, గుంతకల్ డివిజన్‌లో రిఫరల్ పత్రాలు ఇచ్చినప్పటికీ వైద్య పరీక్షలకి గంటల తరబడి జాప్యం చేస్తున్నారని, వైద్యులు, సిబ్బంది కొరత రోగులకి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి గుంతకల్ వైద్య అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు చేపడతానని పీసీఎండీ వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు ఆర్ఎం విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కలుషిత మంచినీటి బాటిళ్లతో నిరసన తెలుపుతున్న మాణికేశ్వర్ నగర్ బస్తీ మహిళలు

## కలుషిత నీటి బాటిళ్లతో మహిళల నిరసన

**తార్నాక, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) :** తార్నాక డివిజన్ మాణికేశ్వర్ నగర్‌లో కొన్ని రోజులుగా మంచినీటిలో డ్రైనేజీ నీరు కలుషితం కావడాన్ని నిరసిస్తూ బస్తీ మహిళలు బుధవారం కలుషిత మంచినీటి బాటిళ్లతో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బస్తీవాసులు మాట్లాడుతూ, జలమండలి అధికారుల నిర్లక్ష్యం వల్ల 10 రోజులుగా మంచినీటి డ్రైనేజీ నీరు కలుషితమవుతుందని మండిపడ్డారు. ఇదే విషయాన్ని ఎన్నిసార్లు జలమండలి అధికారులకు విన్నవించుకున్నా తమ సమస్యను పరిష్కరించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.



సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతశోభన్ రెడ్డితో కలిసి బుధవారం తార్నాకలో షై హెల్త్ హాస్పిటల్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు

- తార్నాక, ఆంధ్రజ్యోతి

# ఉద్యమాల గడ్డ.. అడ్డగుట్ట

● మేడే వచ్చిందంటే ఇక్కడ ఎర్రజెండా పార్టీల ఉత్సవాలు



నలభై ఏళ్లనాటి అడ్డగుట్ట ముఖచిత్రం

**అడ్డగుట్ట ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** అదో ఎత్తైన గుట్ట.. గుడిసెలు తప్పా కనబడని అడ్డగుట్ట ప్రాంతం.. అడ్డగుట్టకు నలభైఏళ్ల చరిత్ర ఉంది. రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద గుడిసెవాసులు వారు. పొద్దంతా పనిచేస్తే గాని పూటగడువని రోజులవి. పలకరించే నాయకులు లేరు.. అడ్డగుట్ట స్థలాన్ని కబ్జా చేయడానికి పూనుకున్న ఓ భూబకాసురుడిపై భూపోరాటం. కొంగు నడుముకుచుట్టిన అక్కాచెల్లెళ్లు.. అన్నా తమ్ముళ్లు. హైదరాబాద్‌లో పుట్టింది భూపోరాటం. దద్దరిల్లిన గుడిసెవాసుల పోరాటం. పోలీసుల కళ్లంతా అటువైపే.. ఏదిఏమైనా అడ్డగుట్టను వారందరూ కలిసి కాపాడుకున్నారు. ఇందుకు గుర్తుగా అక్కడ కామ్రేడ్ ఉపేందర్ స్థూపం నెలకొల్పింది అడ్డగుట్ట వాసులే.

### అమరజీవి ఉపేందర్ స్థూపం.. ఆదరిస్తున్న ప్రజానీకం

అడ్డగుట్టకు చెందిన కె.ఉపేందర్ రైల్వే సంస్థలో పనిచేస్తూ తన ఉద్యోగం, తన కుటుంబమేనని భావించకుండా సమాజంలో ఉన్న దోపిడీని అధ్యయనం చేసిన వ్యక్తి. ఇండ్లులేని వాళ్లకు ఇండ్లు ఇప్పించాలన్నదే ఆయన ధ్యేయం. వివిధ బస్తీల నిర్మాణంలో కీలకపాత్ర పోషించిన ఉపేందర్ అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నాడు. తప్పుడు పోలీస్ కేసుల్లో ఇరికించబడ్డాడు. మరో వైపు ఉద్యోగం చేస్తూ ఇంకో వైపు కుటుంబాన్ని పోషించుకుంటూనే తన జీవితాన్ని అవిశ్రాంతంగా కొనసాగించారు. వాస్తవంగా తన కళాకారుడు. బుర్రకథలో హాస్యనటుడిగా పేదల జీవితాన్ని రాజకీయాలతో జోడించి కళ్లకు కట్టినట్లు హృదయాలను హత్తుకు పోయేటట్లు ప్రేక్షకులకు చెప్పేవాడు. అడ్డగుట్టలో బుర్రకథ ఉంటే చాలు అనేక మంది తండోపతండాలుగా వచ్చేవారు. రాజకీయాల్లో ఆయనకు అవకాశాలు వచ్చినా అవకాశవాదానికి తావు ఇవ్వలేదు. పదవీ వ్యామోహానికి లోనుకాలేదు. రాజకీయ పిరికిమందు ఏ ఒక్క కార్యకర్త నూరి పోయలేదు. ఆయన చనిపోయి 29 ఏళ్లు కావచ్చినా ఆయన జ్ఞాపకార్థం అడ్డగుట్ట కమ్యూనిటీహాలు వద్ద ఉపేందర్ స్థూపాన్ని ఏర్పాటు చేశారు. ఏటా వర్ధంతి, జయంతి వేడుకలు ఘనంగా వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారు. ఎంసీపీఐ నాయకుడు జి.మల్లేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా మేడే ఉత్సవాలు జరుపుకుంటారు. డప్పులు, నృత్యాలు, ఎరుపు రంగు చొక్కాల, ఉద్యమ పాటలతో అడ్డగుట్ట దద్దరిల్లిపోతోంది.

### అడ్డగుట్టకు పెద్దపీఠ వేసిన మాజీ ఎమ్మెల్యే ఓంకార్

అడ్డగుట్టలో నల్గొండ జిల్లా మాజీ దివంగత నేత మద్దికాయల ఓంకార్ విశిష్ట సేవలందించారు. భూకబ్జా దారుడు అనేది లేకుండా చేసిన ముఖ్యవ్యక్తి ఆయన. 1944లో ఆంధ్ర మహాసభలో వాలంటీర్‌గా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పనిచేసిన వ్యక్తి. ప్రభుత్వ మిగులు భూములు పంచడం, దొరల వెట్టిచాకిరీ నుంచి విముక్తి, భూమిశిస్తు రద్దు, గ్రామ రాజ్యాల స్థాపన చేసిన ఉన్నతమైన వ్యక్తి..ముత్యుంజయుడు ఓంకార్.



అడ్డగుట్ట జ్ఞాపకార్థంగా కామ్రేడ్ ఉపేందర్ స్థూపం



పి. తేజ శ్రీనివాస్ కృష్ణ (547)



పి. లహరి (515 మార్కులు)



అనిల్ (566 మార్కులు)



ప్రభల్ రాజ్ (563 మార్కులు)



టి.సతీష్ (549)



హారిక (542)

# పదిలో సత్తా చాటారు

### సర్కారు బడుల్లో చదివే విద్యార్థులదే హవా



ఇందు (540)



జ్యోత్స్న (540)



సహస్ర (537)



భ్రమరాంబ (528)



ఎ.రాజేందర్ (525)



శివరామ్ (521)

**రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) :** సికింద్రాబాద్ మండల పరిధిలో ఉన్న మొత్తం 15 ప్రభుత్వ పాఠశాలలో 501 మంది పదవతరగతి పరీక్షలకు హాజరుకాగా 416 మంది ఉత్తీర్ణులయ్యారని డిప్యూటీ ఈవో శ్రీధర్ తెలిపారు. 14 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. జీహెచ్‌ఎస్ బండిమెట్ విద్యార్థి పాలకొల్లు తేజ శ్రీనివాస క్రిష్ణ 547, వైఎంసీఏ విద్యార్థి సమీనా 543, బన్సీలాల్‌పేట విద్యార్థి రవి శంకర్ తివారి 534, నిషా 530, ఆదయ్య మెమోరియల్ విద్యార్థి రామకృష్ణకు 512, బేగంపేట విద్యార్థి పడిగె లహరి 515, నల్లగుట్ట విద్యార్థి తేజశ్రీ 534 మార్కులు సాధించినట్లు తెలిపారు.

**బేగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** పదవతరగతి ఫలితాల్లో రాజ్‌భవన్ స్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. 574 మార్కులు సాధించి హాసిని రాజ్‌భవన్ స్కూల్ టాపర్‌గా నిలవగా, అనిల్ 566 మార్కులు, ప్రభల్‌రాజ్ 563 మార్కులు సాధించారు. బేగంపేట డివిజన్‌లోని పాటిగడ్డలోగల బండిమెట్ ప్రభుత్వ పాఠశాల స్కూల్ టాపర్‌గా తేజ శ్రీనివాస్ కృష్ణ (547 మార్కులు) సాధించారు.

సీతాఫల్‌మండిలో..

**బౌద్ధనగర్:** పదోతరగతి పరీక్ష ఫలితాల్లో సీతాఫల్‌మండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో మొత్తం 49 మంది పరీక్షలు రాయగా 38 మంది పాసయ్యారు. తెలుగు మీడియంలో 15 మందికి 15మంది పాసయ్యారు. జి.ప్రశాంత్ 533 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలవగా ఎస్. విజయ్ 509 మార్కులు సాధించారు.

అడ్డగుట్టలో..

**అడ్డగుట్ట :** అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థినులు హారిక కు 542 మార్కులు, భ్రమరాంబ 528 మార్కులు సాధించారు.

సనత్‌నగర్‌లో...

**బేగంపేట:** సనత్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన ఇందు (540) సాధించగా, హాసిని 531 మార్కులు సాధించారని పాఠశాల అధ్యాపకులు తెలిపారు. ఫలితాల్లో 73 శాతం ఉత్తీర్ణత సాధించిందన్నారు. ఎస్సార్టీలోని రౌండ్ టేబుల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన సాయికృతి 526, వి.సరస్వతి 515 మార్కులు వచ్చాయి.

రిసాలా బజార్‌లో..

**తిరుమలగిరి:** పదో తరగతి ఉత్తీర్ణతల్లో బొల్లారం రిసాలా బజార్‌లోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో 75మంది పరీక్షలకు హాజరు కాగా 67 మంది పాస్ అయ్యారు. 89.3 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

**బోయినపల్లి:** బోయినపల్లి బాలికల ప్రభుత్వ పాఠశాలకు చెందిన జ్యోత్స్న 540/600, సహస్ర 537/600 మార్కులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గ తెలిపారు. బాపూజీనగర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 38 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 36 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ముఖ్యంగా 549/600 టి.సతీష్, 525/600 ఎ.రాజేందర్, 521/600 శివరామ్ మార్కులు సాధించి ఈ పాఠశాల తిరుమలగిరి మండలస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.

# రాష్ట్రానికి ఆదర్శంగా కంటోన్మెంట్‌ను తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే శ్రీగణేష్



జుపిటర్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, తదితరులు

**బోయినపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** కంటోన్మెంట్‌ను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు. కంటోన్మెంట్ వార్డు-6 సిక్ రోడ్ జుపిటర్ కాలనీలో రూ.39 లక్షల బోర్డు నిధులతో నూతనంగా భూగర్భ డ్రైనేజీ పైపులైన్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం కంటోన్మెంట్ నామినేట్ సభ్యురాలు బానుక నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నర్మదతో పాటు ఎమ్మెల్యే శ్రీగణేష్, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్యఅతిధులుగా పాల్గొని అభివృద్ధి పనుల ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యమని, అందుకే ఒక్కొక్క వార్డులోని సమస్యలను తీరుస్తూ ముందుకెళుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వసహకారం తో సమస్యలే లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో కాలనీలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, ముఖ్యంగా కాలనీలో కమ్యూనిటీ హాల్, డ్రైనేజ్ నిర్మాణం, రోడ్డు నిర్మాణ పనులను ముఖ్య లక్ష్యంగా పెట్టుకొని రెండు నెలల్లో సుమారు రూ.3 కోట్లతో కంటోన్మెంట్‌లో అభివృద్ధి పనులను ప్రారంభించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు బాణాల శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కొరత తీరింది..



వాటర్ ఎయిడ్ సాకారంతో బస్తీలో వేసిన పవర్ బోరు

**అడ్డగుట్ట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) :** అడ్డగుట్ట డివిజన్‌లోని గడ్డమీదిబస్తీలో వాటర్ ఎయిడ్ సాకారంతో బస్తీవాసులు పవర్ బోర్ వేయించుకున్నారు. కొంతకాలంగా మంచినీటి కొరత కారణంగా బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి బస్తీ నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ, గడ్డమీదిబస్తీలో మంచినీటి కొరత కారణంగా ఇబ్బందులు పడుతుంటే బస్తీవాసులందరం కలిసి వాటర్ ఎయిడ్ సంస్థకు లేఖ రాశామన్నారు. దీంతో బుధవారం ఆ సంస్థ ప్రతినిధులు గౌస్య స్పందించి బస్తీలో పవర్ బోర్ వేయించారన్నారు. కార్యక్రమంలో రుద్రవీణ మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు శోభ, ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సికింద్రాబాద్ ఇన్‌చార్జీ రామలీల, సుధాకర్ పాల్గొన్నారు.

## బేగంపేటలో డెంటల్ డాక్టర్ ఆత్మహత్య



కొమ్ము మహర్షి

**బేగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** డెంటల్ డాక్టర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో బ్రాహ్మణవాడిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని మేడ్చల్ జిల్లాలోని మల్లంపేటకు చెందిన కొమ్ము మహర్షి (30) డెంటల్ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే కొంత కాలంగా బై పోలార్ డిజార్డర్ (ఒక విధమైన మానసిక) వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో తరచూ చాను చనిపోవాలనుకుంటున్నట్లు చెప్పేవాడు. దీంతో మంగళవారం బేగంపేటలో ఉన్న తన సోదరుడికి ఫోన్ చేసి తాను చనిపోతానని చెప్పడంతో కొమ్ము మహర్షిని బేగంపేటలోని బ్రాహ్మణవాడిలోని తన ఇంటికి తీసుకొచ్చాడు. బుధవారం మధ్యాహ్నం పని మీద సోదరుడు బయటకు వెళ్లిన సమయంలో ఇంట్లో బెడ్ రూంలో ఉన్న ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొంత సేపటి అనంతరం ఇంటికి వచ్చిన సోదరుడు గది తలుపు మూసి ఉండడం గమనించి అనుమానంతో తలు పు నెట్టగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని వేలాడడం గమనించాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురికి తరలించారు. భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బేగంపేట ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు తెలిపారు.

## నకిలీ ఇన్‌వాయిస్‌లతో సైబర్ మోసం

### నగరవాసి నుంచి రూ.1.17 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** కంప్రెసర్ విడిభాగాల కోసం ఆన్‌లైన్‌లో అన్వేషించిన ఉద్యోగికి నకిలీ ఇన్‌వాయిస్‌లు పెట్టిన సైబర్ నేరగాళ్లు రూ.1.17 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన ప్రైవేటు ఉద్యోగి (55) ఇండియా మార్ట్‌లో జాయింట్ కంప్రెసర్‌ల కోసం వెతికాడు. తర్వాత కొంత సేపటికి సైబర్ నేరగాడు బాధితుడిని సంప్రదించాడు. తాము అమెరికా తయారీ సంస్థ నుంచి ఫోన్ చేస్తున్నామని, మీరు వెతుకుతున్న పరికరాలు తక్కువ ధరకే సరఫరా చేస్తామని నమ్మబలికాడు. ఇన్‌వాయిస్ పంపమని కోరగా బాధితుడిని నమ్మించేందుకు నకిలీ ఇన్‌వాయిస్‌లు పంపాడు. ఇది నమ్మిన బాధితుడు వారు సూచించిన ఖాతాకు రూ.1.17 లక్షలు బదిలీ చేశాడు. ఆర్డర్ చేసిన కంప్రెసర్ విడిభాగాలు డెలివరీ కాకపోవడం, ఫోన్ స్విచ్చాఫ్ రావడంతో మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైం ఠాణాలో ఫిర్యాదు చేశాడు.



నాంపల్లి రైల్వే స్టేషన్‌లో రైళ్లో తనిఖీ చేస్తున్న ఆర్పీఎఫ్ సీఐ కల్పన

## రైళ్లలో విస్తృత తనిఖీలు

**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** రైళ్లలో ప్రయాణికులకు ఆపద వస్తే 139 నెంబరుకు కాల్ చేయాలని నాంపల్లి ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ కల్పన సూచించారు. నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆర్పీఎఫ్ పోలీసులు అన్ని ప్లాట్ ఫాంలలో తనిఖీలు చేశారు. వెయిటింగ్ హాళ్లు, స్టాళ్లు, రైల్వే స్టేషన్‌కు వస్తున్న ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేశారు. నాంపల్లి నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లే రైళ్లల్లో సైతం తనిఖీలు చేసి, ఆపద వస్తే అత్యవసర పరిస్థితుల్లో వెంటనే కాల్ చేయాలని వారి సమస్యల్ని వెంటనే పరిష్కరిస్తామన్నారు. నాంపల్లి రైల్వే స్టేషన్‌లో ఇరవై నాలుగు గంటలు ఆర్పీఎఫ్ పోలీసులు బందోబస్తులో ఉంటారన్నారు.



గాంధీ ఫిజియోథెరపిలో నూతన పరికారల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్ రాజకుమారి

## గాంధీ ఆస్పత్రిలో నూతన పరికరాలు

**అడ్డగుట్ట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** గాంధీ ఆస్పత్రిలోని ఓపీ విభాగంలో ఉన్న ఫిజియోథెరపీ సెంటర్‌లో నూతన పరికరాల సెంటర్‌ను బుధవారం గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పలు రకాల రుగ్మలతో శారీరక బాధల నుంచి ఫిజియోథెరపీ ద్వార ఉపశమనం లభిస్తుందన్నారు. సెంటర్‌లో కొత్త పరికరాలు రావడంతో రోగులకు మరింత సేవలందిస్తామన్నారు. కార్యక్రమంలో గాంధీ డిప్యూటీ సూపరింటెండెంట్ సుభోద్ కుమార్, ఆర్థోపెడిక్ విభాగాధిపతి ప్రొఫెసర్ వాల్యా, ఆర్ఎంఓ శేషాద్రి, అర్బన్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది టెక్నీషియన్లు పాల్గొన్నారు.



బోయిన్‌పల్లిలో కెమెరాలను ప్రారంభిస్తున్న డీసీపీ రష్మీ పెరుమాళ్, అదనపు డిసిపి అశోక్, ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం : డీసీపీ

**బోయినపల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో 120 అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని, నేరాలను నివారించడంలో, నేరస్తులను పట్టుకోవడంలో సహాయపడతాయని నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ అన్నారు. మహిళా పరిరక్షణ ఏర్పాట్లలో భాగంగా బోయినపల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి విజ్ఞప్తి మేరకు సిఎస్ఆర్ నిధుల నుండి జెమిని ఎడిబుల్స్ అండ్ ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్ (జిఈఎఫ్) సహకారంతో రూ.32 లక్షల విలువచేసే సీసీ కెమెరాలను డీఐ సర్దార్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బుధవారం జరిగిన సిసి కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నార్త్ జోన్ డిసిపి రష్మీ పెరుమాళ్, అదనపు డిసిపి అశోక్, ఎసిపి గోపాలకృష్ణమూర్తిలు ముఖ్యఅతిధులుగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఐలు శివశంకర్ తో పాటు బోయినపల్లి పోలీస్ సిబ్బంది, పీస్ కమిటీ సభ్యులు, బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సౌరబ్ నారాయణ గోస్వామి కన్నుమూత



**అడ్డగుట్ట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) :** ఆధ్యాత్మిక గురువు సౌరబ్ నారాయణ గోస్వామి మహరాజు అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కన్ను మూశారు. సికింద్రాబాద్ మహేంద్రాహిల్స్ గోశాల ఇస్కాన్ ఆలయం తెలుగురాష్ట్రాల్లో ఇస్కాన్ ఆలయాల మహాగురువు కొంత కాలంగా అనారోగ్యంతో ఉంటూ బుధవారం కన్ను మూశారు. ఇస్కాన్ ఆలయంలో భక్తుల కోసం ఆయన పార్థివదేహాన్ని ఉంచారు.